కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

శ్రీ శంకరాచార్య విరచితమ్

శ్రీ మీనాక్షీ స్తోత్రమ్

- భావార్థముతో. -



సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A.,
గౌతమీనగర్,3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/

Kiron Type Institute

Kiron Type Institute

కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్

మధుర మీనాక్షి పూర్వాపరాలు

తమిళ గ్రంథం తిరువిలై యాతర పురాణంలోని కథనం ప్రకారం ఒకప్పుడు మధురై ప్రాంతాన్ని పాలించిన మలయధ్వజ పాండ్యరాజుకు చాలాకాలం వరకూ సంతానం కలుగలేదు.

అపుడు ఋత్విక్కులు ఆ రాజుకు సంతానం కోసం యజ్ఞం చేయమని, ఆ కారణంగా సంతానం పొందడానికి ప్రతిబంధకమైన పాపం నివారింపబడి సంతానం కలిగే అవకాశం ఉందని తెలియజేసారు.

ఆయన ఋత్విక్కుల ఆనతి మేరకు భార్య కాంచనమాలతో కలిసి పుత్ర సంతానం కోసం యజ్ఞం చేయగా యజ్ఞగుండం లోంచి పుత్రునికి మారుగా మూడేళ్ళ వయసున్న ఒక ఆడపిల్ల పైకి వచ్చి తండ్రీ అంటూ పిలుస్తు ఆ రాజును చేరుకుంది. రాజు సంతోషించి ఆ శిశువును అక్కున చేర్చుకున్నారు. కానీ ఆ పిల్ల పుడుతూనే మూడు స్తన్యములతో పుట్టింది. ఆయన చాలా బాధపడ్డాడు. ఇదేమిటి, ఆడపిల్ల ఇలా వికారంగా వుంటే లోకంలో ఎవ్వరు ఈమెను భార్యగా స్వీకరిస్తారు అని బాధపడసాగాడు. అప్పుడు అశరీరవాణి ఇలా పలికింది. - "ఈమె ఇలా పుట్టడానికి కారణం ఈమె భర్తను నీవు నిర్ణయించలేవు సుమా అని చెప్పడానికి, ఈమెను ఏ పురుషుడు చూసినప్పుడు ఈమె మూడు స్తన్యములలో ఒకటి అదృశ్యమవుతుందో ఆ పురుషుడే ఈమెకు భర్త కాగల వ్యక్తి అని - ఆమెను కొడుకు మాదిరిగానే పెంచమని పలికింది" ...07



Kiron Type Institute

Kiron Type Institute

శ్రీ మీనాక్షీ స్తోత్రమ్ - భావార్థముతో.

01. శ్రీవిద్యే శివవామభాగ నిలయే శ్రీ రాజరాజార్చితే
శ్రీనాథాదిగురుస్వరూపవిభవే చింతామణీపీఠికే।
శ్రీవాణీగిరిజానుతాంఘ్రికమలే శ్రీశాంభవి శ్రీశివే
మధ్యాహ్నే మలయ ధ్వజాధిపసుతే మాం పాహి మీనాంబికే॥

శ్రీవిద్యాస్వరూపిణివి, శివుని ఎడమ భాగమునందు నివసించుదానవు, కుబేరునిచే పూజింపబడుదానవు, శ్రీనాథుడు మొదలగు గురువుల (విష్ణు - బ్రహ్మ - మహేశ్వరులు). స్వరూపమైన దానవు, చింతామణీ పీఠమునందుండు దానవు, లక్ష్మి - సరస్వతీ - పార్వతులచే నమస్కరించబడు పాదపద్మములు కలదానవు, శివుని భార్యవు, మంగళ స్వరూపిణివి, మధ్యాహ్న సమయమునందు మలయధ్వజ మహారాజుకు కుమార్తెగా అవతరించిన దానవు అగు మీనాక్షీ! నన్ను కాపాడుము.

02. చక్రస్థేచపలే చరాచర జగన్నాథే జగత్పూజితే
ఆర్తాలీవరదే నతాభయకరే వక్షోజ భారాన్వితే।
విద్యే వేదకలాప మౌళివిదితే విద్యుల్లతా విగ్రహే
మాతః పూర్ణ సుధారసార్ద్ర హృదయే మాం పాహి మీనాంబికే॥

శ్రీచక్రమునందుండు దానవు, స్థిరమైనదానవు, చరాచర ప్రపంచమును పాలించు దానవు, జగత్తులచే పూజింపబడు దానవు, దీనులకు వరము లిచ్చెడిదానవు, భక్తులకు అభయమొసంగు దానవు, స్తన భారము కలదానవు, విద్యా స్వరూపిణివి, వేదాంతముచే తెలియబడుదానవు, మెరుపు వంటి శరీరము కలదానవు, తల్లివి, అమృతముతో ఆర్ద్రమైన హృదయము కలదానవు అగు మీనాక్షీ! నన్ను కాపాడుము.

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్
Kiron Type Institute

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

03. కోటీరాంగద రత్నకుండలధరే కోదండ బాణాంచితే
కోకాకార కుచద్వయో పరిలసత్ప్రాలంబి హారాంచితే।
శింజన్నూపుర పాదసారస మణిశ్రీపాదు కాలంకృతే
మద్దారిద్ర్య భుజంగ గారుడఖగే మాం పాహి మీనాంబికే॥

కిరీటము - కంకణములు - రత్నకుండలములు అలంకరించుకున్న దానవు, ధనుస్సు - బాణము పట్టుకున్న దానవు, చక్రవాక పక్షుల వంటి రెండు స్తనములపై ప్రకాశముగా వ్రేలాడుచున్న హారములు అలంకరించుకున్న దానవు, ఘల్లుమను గజ్జెలతోనూ, మణులతో శోభిల్లు పాదుకలతోనూ అలంకరింపబడిన పాదములు కలదానవు, నా దారిద్ర్యమను సర్పమును సంహరించు గరుడపక్షి వంటి దానవు అగు మీనాక్షీ! నన్ను కాపాడుము.

04. బ్రహ్మేశాచ్యుత గీయమానచరితే ప్రేతాసనాన్తస్థితే
పాశోదంకుశ చాపబాణకలితే బాలేందు చూడాంచితే।
బాలే బాలకురంగ లోలనయనే బాలార్క కోట్యుజ్జ్వలే
ముద్రారాధిత దేవతే మునినుతే మాం పాహి మీనాంబికే॥

బ్రహ్మ - విష్ణు - మహేశ్వరులచే స్తుతింపబడు దానవు, బ్రహ్మ - విష్ణు - రుద్ర - ఈశ్వర - సదాశివులను పంచప్రేతల ఆసనము నధిష్ఠించిన దానవు, పాశము - అంకుశము - ధనుస్సు - బాణము ధరించిన దానవు, తలపై బాలచంద్రుని అలంకరించుకున్న దానవు, బాలవు, లేడిపిల్లవంటి చంచలమైన కన్నులు కలదానవు, కోట్లాది బాలసూర్యుల వలె ప్రకాశించుచున్న దానవు, ముద్రలచే ఆరాధించబడు దేవతవు, మునులచే ప్రార్థింపబడు దానవు అగు మీనాక్షీ! నన్ను కాపాడుము.

Kiron Type Institute

Kiron Type Institute

05. గంధర్వామర యక్షపన్నగనుతే గంగాధరాలింగితే
గాయత్రీ గరుడాసనే కమలజే సుశ్యామలే సుస్థితే।
ఖాతీతే ఖలదారు పావకశిఖే ఖద్యోత కోట్యుజ్జ్వలే
మంత్రారాధిత దేవతే మునినుతే మాం పాహి మీనాంబికే॥

గంధర్వులు – దేవతలు – యక్షులు – సర్పములచే స్తుతించబడు దానవు, శివునిచే ఆలింగనము చేసుకొనబడిన దానవు, నిన్ను స్తుతించువారిని రక్షించుదానవు, గరుడునిపై కూర్చున్న దానవు, కమలమునందు పుట్టినదానవు, నల్లని దానవు, స్థిరమైన దానవు, ఆకాశమును ఆక్రమించిన దానవు, దుష్టులనే కొయ్యలను తగులబెట్టు అగ్నిజ్వాలవు, కోట్లాది సూర్యులవలే వెలుగొందుచున్న దానవు, మంత్రములచే ఆరాధింపబడు దేవతవు అగు మీనాక్షీ! నన్ను కాపాడుము.

06. నాదే నారద తుంబురాద్య వినుతే నాదాంత నాదాత్మికే
నిత్యే నీలలతాత్మికే నిరుపమే నీవారశూకోపమే।
కాంతే కామకలే కదంబనిలయే కామేశ్వరాంకస్థితే
మద్విద్యే మదభీష్ట కల్పలతికే మాం పాహి మీనాంబికే॥

నాదస్వరూపిణివి, నారదుడు – తుంబురుడు మొదలైన వారిచే స్తుతించబడుదానవు, నాదము చివరనుండు అనునాద స్వరూపిణివి, నిత్యమైన దానవు, నల్లని లత వంటి శరీరము కలదానవు, సాటిలేని దానవు, ధాన్యపు గింజపై నుండు మొనవలే సూక్ష్మమైన దానవు, మనోహరమైన దానవు, కామకళాస్వరూపిణివి, కడిమి చెట్లవనము నందుండు దానవు, కామేశ్వరుని ఒడిలో కూర్చున్నదానవు, నా జ్ఞానస్వరూపిణివి, నా కోరికలు తీర్చు కల్పతరువు అగు మీనాక్షీ! నన్ను కాపాడుము.

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్
Kiron Type Institute
Kiron Type Institute

07. వీణానాద నిమీలితార్ధ నయనే విస్రస్త చూలీభరే
తాంబూలారుణ పల్లవాధరయుతే తాటంక హారాన్వితే।
శ్యామే చంద్రకలా వతంసకలితే కస్తూరికాఫాలికే।
పూర్ణే పూర్ణకలాభి రామవదనే మాం పాహి మీనాంబికే॥

వీణానాదము వినుచు అరమోడ్పుకన్నులు కలదానవు. కొంచెముగా జారిన కొప్పు కలదానవు, తాంబూలముచే ఎర్రనైన చిగురుటాకులవంటి పెదవి కలదానవు, కమ్మలు - హారములు అలంకరించుకున్న దానవు, నల్లని దానవు, చంద్రకళను శిరోభూషణముగా అలంకరించుకున్న దానవు, నొసటిపై కస్తూరి తిలకమును ధరించిన దానవు, పరిపూర్ణు రాలవు, పూర్ణచంద్రుని వలే అందమైన ముఖము కలదానవు అగు మీనాక్షీ! నన్ను కాపాడుము.

08. శబ్దబ్రహ్మమయీ చరాచరమయీ జ్యోతిర్మయీ వాఙ్మయీ
నిత్యానందమయీ నిరంజనమయీ తత్త్వంమయీ చిన్మయీ।
తత్త్వాతీతమయీ పరాత్పరమయీ మాయామయీ శ్రీమయీ
సర్వైశ్వర్యమయీ సదాశివమయీ మాం పాహి మీనాంబికే॥

శబ్దబ్రహ్మ స్వరూపిణివి, చరాచరజగత్స్వరూపిణివి, జ్యోతిర్మయివి, వాఙ్మయివి, నిత్యానందరూపిణివి, నిరంజన స్వరూపిణివి, “తత్ - త్వం” శబ్దములకు అర్థమైన దానవు, జ్ఞానమూర్తివి, తత్త్వముల కతీతమైన దానవు, శ్రేష్ఠమైన వాటికంటే శ్రేష్ఠమైన దానవు, మాయా స్వరూపిణివి, లక్ష్మీ స్వరూపిణివి, సర్వైశ్వర్యములతో పరిపూర్ణురాలవు, సదాశివ స్వరూపురాలవు అగు మీనాక్షీ! నన్ను కాపాడుము.

- - - = - - -

...2. తల్లితండ్రులు ఆమెను పుత్రునిగానే భావించి ఆ విధంగానే పెంచసాగారు. ఆమెకు అన్ని విద్యలతోపాటుగా యుద్ధ విద్యలు కూడా నేర్పించారు. అన్ని విద్యలతో పాటుగా యుద్ధ విద్యలలో ప్రావీణ్యంపొంది పెద్దయిన తరువాత పలు రాజ్యాలను గెలుచుకుని, ఆ నగరాన్ని పాలించసాగింది.

ఒక రోజు ఆమె ఎదుట శివుడు ప్రత్యక్షమయ్యాడు. శివుని దర్శించగానే ఆమె మూడవ రొమ్ము మాయమయింది. దానితో ఆయనే తన భర్త అని గ్రహించింది. పార్వతీదేవికి మరో రూపమైన ఆమెను శివుడు వివాహమాడాడు.

శివపార్వతుల వివాహం జరిపించడం కోసం మీనాక్షీ సోదరుడైన విష్ణుమూర్తి వైకుంఠం నుంచి తరలి రాసాగాడు. అయితే స్వర్గలోకంలో దేవతలు ఆడిన నాటకం కారణంగా ఇంద్రుని వంచనకు గురిఅయిన విష్ణువు సమయానికి కళ్యాణ మండపానికి రాలేకపోతాడు. విష్ణుమూర్తి రాక ఆలస్యం కావడంతో, ఆలోగా తురుప్పరాం కుంద్రంకికి చెందిన స్థానిక దేవుడు పవలాకనైవాల్ పెరుమాళ్ ఆధ్వర్యంలో వారి వివాహం జరిగిపోతుంది. (ఈ వివాహాన్నే ప్రతి ఏటా “అళకర్ తిరువళ”గా వేడుకగా నిర్వహిస్తారు. తదనంతర కాలంలో నాయకరాజుల పాలనలో “తిరుమలై నాయకర్” అనే పాలకుడు ఈ “అళకర్ తిరువళ”ను “మీనాక్షీ పెళ్లి”కి జత కుదిర్చాడు. దాంతో ఈ వేడుకకు “చిత్తిరై తిరువళ”గా అభివర్ణించడం జరిగింది). వారిద్దరూ కొంత కాలం మధురై నగరాన్ని పాలించారు.

ఆ తర్వాత వారికి ఒక కుమారుడు కలుగుతాడు. అతనికి “ఉగ్ర పాండ్యన్” అని పేరు పెడతారు. ఆ బాలుని మురుగన్ (కుమారస్వామి) అపర అవతారంగా పేర్కొంటారు. అతనిని సింహాసనంపై కూర్చోపెట్టి తాము సుందరేశ్వర మీనాక్షిలుగా (దైవాలుగా) ఆలయంలో కొలువు తీరారు.

పేరెన్నికగన్న మధురై మీనాక్షి ఆలయం ప్రస్తావన 6వ శతాబ్దానికి చెందిన తమిళ సంగమ సాహిత్యంలో కనిపిస్తుందని అంటారు. ఈ ఆలయం ప్రాచీన గ్రంథాలలో ఉన్నా, 14వ శతాబ్దం అనంతరమే ప్రస్తుత ఆలయ నిర్మాణం జరిగిందని చెబుతారు.

– – –

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్







(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియజేయవలసినదిగా మనవి. --- 994 994 1430 OR 944 044 9650)

Kiron Type Institute